అగ్నిప్రమాదాలపై అవగాహన



అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

రాజంపేట రూరల్ : అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా నాలగవ రోజు అయిన సోమవారం పట్టణంలోని పలు పెట్రోల్ బంక్‌ల సిబ్బందికి అగ్నిమాపక కేంద్ర అధికారి పి.శివశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించారు. ముందుగా సిబ్బందికి ప్రమాద నివారణ కరపత్రాలు పంపిణీ చేశారు. ఎల్పీజీ గ్యాస్ సిలెండర్ ద్వారా అగ్నిప్రమాదాలు జరిగితే ఎలా నివారించాలో సిబ్బంది చేత చేయించి అవగాహన కల్పించారు. అగ్నిప్రమాదాలు ఎదురైనప్పుడు ఏ విధంగా ఎదుర్కోవాలో వివరించారు. ఎన్‌ఓసీ గైడ్‌లైన్స్ కరపత్రాలను ప్రజలకు అందించి అవగాహన కల్పించారు. ఎక్కడైనా ప్రమాదం సంభవిస్తే 101, 08565- 240299 నెంబర్లకు ఫిర్యాదు చేయాలని కోరారు.

మహిళా అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

– ఆసరా మెగా చెక్కు పంపిణీలో ఎమ్మెల్యే మేడా, జెడ్పీ ఛైర్మన్ ఆకేపాటి



నందలూరులో వైఎస్సార్ ఆసరా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్, ఎంపీపీ

నందలూరు(రాజంపేట) : మహిళల తోడ్పాటు కోసమే వైఎస్సార్ ఆసరా కార్యక్రమం తీసుకొచ్చినట్టు రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డిలు అన్నారు. సోమవారం నందలూరు మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన వైఎస్సార్ ఆసరా సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమన్నారు. మహిళలకు ఇచ్చిన ప్రతి హామీని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చారన్నారు. మహిళకు ఇచ్చిన హామీలు నేరవేర్చిన తర్వాతే మహిళల దగ్గరకు వెళ్లి ఓట్లు అడుగుతానని చెప్పిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. మూడవ విడత వైఎస్సార్ ఆసరా నిధులు విడుదలైనట్లు వివరించారు. నేరుగా మహిళల ఖాతాల్లో పడతాయన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ కార్పొరేషన్ డైరెక్టరు లక్ష్మీనరసయ్య, తిరుపతి ఎమ్మెల్యే సోదరుడు భూమన శంకర్ రెడ్డి, జిల్లా వక్ఫ్ బోర్డు సెక్రటరీ అమీర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గొబ్బిళ్ల త్రినాథ్, ఏపీఎం వసుంధర, మండల కో - ఆప్షన్ సభ్యుడు కలీం, మండల ఉపాధ్యక్షుడు నాయనపల్లె అనుదీప్, వైఎస్సార్‌సీపీ నాయకులు నడివీధి సుధాకర్, సౌమిత్రి, మోదుగల చంద్రశేఖర్, అన్నం నాగేంద్ర, మైనార్టీ నాయకులు మున్వర్‌బాషా, బీసీ నాయకులు హిమగిరి, తుమ్మల శ్రీధర్‌గౌడ్, ఎస్సీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు పెనుబాల నాగసుబ్బయ్య, మార్కెట్ కమిటీ డైరక్టరు పల్లెమాధవి తదితరులు పాల్గొన్నారు. ఏపీఎం వసుంధర నేతృత్వంలో వైఎస్సార్ ఆసరా సభకు విచ్చేసిన ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్, ఎంపీపీలకు మహిళలు ఘనస్వాగతం పలికారు. అనంతరం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి మహిళలతో కలిసి వారు పాలాభిషేకం చేశారు.

పార్టీలకతీతంగా పథకాల అమలు



రైల్వేకోడూరు: సమస్యలు తెలుసుకుంటున్న ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు : ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తెలియజేస్తామని ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని రెడ్డివారిపల్లె, ఎస్.ఉప్పరపల్లె పంచాయతీలలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో కొరముట్ల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి రహిత పాలనను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్నారన్నారు. ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వాల హయాంలో వారు ఎంత అభివృద్ధి చేశారో, ఈ నాలుగు సంవత్సరాలల్లో మేము చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేస్తామన్నారు. అనంతరం ప్రతి ఇంటికి వారి సమ్మతితో మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లు అతికించారు.

రూ.3 కోట్లతో రోడ్డు ఏర్పాటు

మండలంలోని ఎస్.ఉప్పరపల్లె పంచాయతీలోని మారావారిపల్లెలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం అరుంధతివాడ గ్రామస్తులు తమకు కేటాయించిన జగనన్న కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. స్పందించిన కొరముట్ల జగనన్న కాలనీల వరకు రూ.3 కోట్లతో పూర్తిస్థాయిలో రోడ్డు సౌకర్యం, కల్వర్టులు నిర్మాణం చేపట్టుతానని హామి ఇచ్చాడు. వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, హేమనవర్మ, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ సుబ్బరామరాజు, సర్పంచ్ కవిత, వెంకటరెడ్డి, పెంచల్‌రెడ్డి, రాజారెడ్డి, సుబ్బయ్య, హరిక్రిష్ణారెడ్డి, మల్లు క్రిష్ణారెడ్డి, దామర్ల సిద్దయ్య, రమణారెడ్డి, వెంకటేష్, డీవీ రమణ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే సీఎం ధ్యేయం

ఓబులవారిపల్లె : ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని ఏపీ టీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం చిన్నఓరంపాడు సచివాలయ పరిధిలో జగనన్న నువ్వే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటి యాజమానుల అనుమతితో గృహాలకు స్టిక్కర్లను అతికించి బుక్‌లెట్లను పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్ ముక్కా రమేష్‌కుమార్ రెడ్డి, సర్పంచ్ గంగురాజు, ఎంపీటీసీ దుర్గాప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు బీఆర్ ప్రేమ్ పాల్గొన్నారు.

సర్పంచ్ మల్లెం ఈశ్వరయ్య ఆధ్వర్యంలో వైకోట గ్రామంలో జగనన్న నువ్వే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్ళి కుటుంబంలో ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకొని వారికి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు గురించి వివరించి స్టిక్కర్లను అతికించారు.

పుల్లంపేటలో..

పుల్లంపేట : రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జగనన్న నువ్వే మా భవిష్యత్తు కార్యక్రమం చేపడుతున్న నేపథ్యంలో సోమవారం మండల పరిధిలోని రామాపురం గ్రామంలో జెడ్పీటీసీ దార్ల గీతాదేవీ, పార్టీ నాయకుడు రామనాథం ఆధ్వర్యంలో జగనన్న నువ్వే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా వారు రామాపురం పంచాయతీలో ఇంటింటా తిరిగి ప్రభుత్వ పథకాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించి రాబోయే ఎన్నికలలో జగనన్నను మరలా ముఖ్యమంత్రిని చేయాలని ప్రజలను కోరారు. అడ్వకేట్ నాయక్, సుబ్రమణ్యం చౌదరి, శ్రీనివాస చౌదరి, కొమ్మా ఎల్లయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం



రాయచోటి: పథకాల అమలుతీరుపై అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

రాయచోటి : ప్రజల గుండెల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సుస్థిర స్థానాన్ని దక్కించుకున్నారని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. సోమవారం రాయచోటి మున్సిపాలిటీ 19వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. నాలుగు కుళాయిలు, కె.రామాపురం మెయిన్ రోడ్డు, ఎలకచెట్టు, గణేష్ నగర్, గాలివీడు మెయిన్ రోడ్డు, సందీప్ స్కూల్, కుండవీధి సచివాలయం వీధి, అంగన్‌వాడీ వీధి, సీఐ వీధి, హాస్టల్ వీధి, సరస్వతి నగర్, చేపల వీధులలోని ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమాన్ని వివరిస్తూ, ప్రజలతో మమేకమవుతూ, ప్రజా సమస్యలపై ఆరా తీశారు.

కొత్తపేట రామాపురం మెయిన్ రోడ్డులో పక్షవాతంతో బాధపడుతున్న ఇక్బాల్ తనకు పెన్షన్ ఇప్పించాలని కోరగా, పెన్షన్ మంజూరునకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. స్థానికుల విన్నపంపై చేతి పంపుల మరమ్మతులు, కల్వర్టుల మరమ్మతులను చేపడతామని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. అన్ని వీధులలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. పర్యటనలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషా, మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్, గంగా ప్రసాద్, కౌన్సిలర్ జయన్న నాయక్, మదనమోహన్ రెడ్డి, భాస్కర్, శంకర్ రెడ్డి, కౌన్సిలర్ పల్లా రమేష్, జిల్లా వ్యవసాయ సలహా సభ్యుడు ద్వినెపాడు రవిరాజు, బిసి నాయకుడు నాగభూషణం, ఆర్ట్స్ శంకర్, విద్యుత్ ఉద్యోగుల సంఘం నాయకుడు రామలింగారెడ్డి, నాగిరెడ్డి, పాదలపల్లె గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

రోగి సహాయకుల కోసం విశ్రాంతి గదులు

రాయచోటి టౌన్ : రాయచోటి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రోగి సహాయకుల కోసం విశ్రాంతి భవనాలు (గదులు) నిర్మించడం అభినందనీమని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రాయచోటి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి ఆవరణంలో వీరబల్లె మండలం గడికోటకు చెందిన మల్లికార్జునరెడ్డి ఆయన కుమారుడి జ్ఞాపకార్థం రూ.36 లక్షలతో భవనాన్ని నిర్మించి ప్రభుత్వ ఆస్పత్రికి అప్పగించారు. ఈ భవనాలను ప్రారంభించడానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

అర్జీదారులకు అన్నదానం

రాయచోటి : జిల్లా కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కేంద్రం గ్రీవెన్సెల్ అర్జీదారులకు, ప్రజలకు ఆకలి తీరుస్తుండటం ఆనందదాయకంగా ఉందని వైఎస్ఆర్‌సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. రామాపురం మండల స్టోన్ క్రషర్స్ సౌజన్యంతో సోమవారం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన కేంద్రాన్ని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సందర్శించి అర్జీదారులకు, ప్రజలకు శ్రీకాంత్‌రెడ్డి స్వయంగా వడ్డించారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై నిరసన



కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం చేస్తున్న దృశ్యం

రాజంపేట రూరల్ : విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణను నిలిపివేస్తూ కేంద్ర మంత్రి వర్గం ప్రకటించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. జాతీయ రహదారిపై ఉన్న ఎన్టీఆర్ సర్కిల్ వద్ద సోమవారం నిరసన తెలిపిన అనంతరం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విశాఖ ఉక్కు పరిశ్రమపై కత్తిగట్టి మరో వంచనకు పాల్పిండిందని మండిపడ్డారు. నిరసనలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎంఎస్ రాయుడు, పట్టణ కార్యదర్శి ఈ.సికిందర్, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

స్పందన అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

రాజంపేట : ప్రజల నుంచి వచ్చే స్పందన అర్జీలను ఆయా శాఖల అధికారులు సత్వరమే పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని రాజంపేట సబ్‌కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ తెలిపారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ కొన్ని మండలాల్లో స్పందన అర్జీలను అధికారులు పరిష్కరించడంలేదనే విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. అటువంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

చలివేంద్రానికి స్థలం చూపండి

ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటుకు స్థలం చూపాలని రాజంపేట సబ్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌కు సోమవారం విద్యార్థిని వేలూరు రాశి వినతి పత్రాన్ని అందజేశారు. స్పందించిన సబ్‌కలెక్టర్ స్థలాన్ని పరిశీలించి విద్యార్థినికి న్యాయం చేయాలని తహసీల్దారుకు సూచించారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

రాయచోటి టౌన్ : రాయచోటి కోర్టులో ఉద్యోగం చేసే చిరుద్యోగులకు రాయచోటి కోర్టు బార్ అసోసియేషన్ నిత్యావసర వస్తువులు అందజేశారు. సోమవారం రాయచోటి కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. నాగిరెడ్డి, కార్యదర్శి ఉదయగిరి రామాంజనేయులు ఆధ్వర్యంలో మిత్రా యిగిరి ఖాదర్‌బాషా సౌజన్యంతో ఎంపిక చేసిన 30 మంది ఉద్యోగులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

పుల్లంపేటలో..

పుల్లంపేట : విభిన్న ప్రతిభావంతుల సేవాసంఘం ఆధ్వర్యంలో సోమవారం పుల్లంపేటలో కార్తీక్ నాయుడు సహకారంతో పేదలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్తీక్ నాయుడు మాట్లాడుతూ పేదలకు సహాయ సహకారం అందించడంలో ఎంతో తృప్తి ఉందని, దాతలు ముందుకు వచ్చి పేదలకు సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సుబ్బనరసారెడ్డి, అబ్దుల్ ఖాదర్, ఖాదర్ బాషా, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

గాలివీడులో సీపీఐ ప్రచార భేరి



నిరసన తెలుపుతున్న సీపీఐ నేతలు

గాలివీడు : మోడీ పాలనలో సామాన్యులను మాటలతో గారడీ చేస్తూ సంపన్నులకు మాత్రం మూటలు అందజేస్తున్నారని సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి జక్కుల వెంకటేష్ పేర్కొన్నారు. సోమవారం గాలివీడు బస్టాండ్ ఆవరణలో సీపీఐ ప్రచార భేరీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా వ్యతిరేఖ, నిరంకుశ, బీజేపీ ప్రభుత్వాన్ని సాగనంపుదాం, దేశాన్ని కాపాడుకుందాం అనే నినాదాన్ని దేశవ్యాప్తంగా కమ్యూనిస్టు శ్రేణులు ప్రజలను చైతన్యం చేసే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. మోడీ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందన్నారు. కార్పొరేట్ కంపెనీలకు కోట్ల రూపాయలు రాయితీలు ఇచ్చి సామాన్యులపై ఎడాపెడా భారాలు మోపుతూ ప్రధాని మోడీ నియంతలా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు భాస్కర్ యాదవ్, కృష్ణమూర్తి, దీపక్, రమేష్ నాయక్, శివ, మస్తాన్, అంజి తదితరులు పాల్గొన్నారు.

23 నుంచి మహాభారత యజ్ఞం



విగ్రహాల ఊరేగింపు నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు

రామాపురం : ఈనెల 23వ తేదీ నుంచి జరగబోయే మహాభారత యజ్ఞానికి మండల పరిధిలోని నల్లగుట్టపల్లె గ్రామం నుంచి సోమవారం విగ్రహాల ఊరేగింపును కమిటీ సభ్యులు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ మహాభారతాన్ని వీక్షించేలా చర్యలు చేపట్టినట్టు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. రాయచోటి శాసనసభ్యులు గడికోట శ్రీకాంత్‌రెడ్డి ఈ మహాభారత యజ్ఞాన్ని రామాపురం మండలంలో ప్రతి సంవత్సరం నిర్వహించాలని కమిటీ సభ్యులకు సూచిస్తూ తన వంతు సహాయం అందిస్తానని సభ్యులకు తెలియజేశారు. కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి, జెడ్పీటీసీ వెంకటరమణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్‌రెడ్డి, రాజారెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేస్, సింగిల్ విండో పెద్దిరెడ్డి, గ్రామ సర్పంచ్ నాగభూషన్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు, ప్రసాద్‌రెడ్డి, నాగబసిరెడ్డి, భక్తవత్సలరెడ్డి, దొర, ఆంజనరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, సత్యయాదవ్, హరినాథ్, ఓబులేసు, నరేంద్రకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న అర్జునుడి తపస్సు కార్యక్రమం



కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

చిన్నమండెం : మండల పరిధిలోని కొత్తపల్లె గ్రామంలో వెలసియున్న మల్లూరమ్మ ఆలయం వద్ద జరుగుతున్న మహాభారత యజ్ఞంలో భాగంగా సోమవారం అర్జునుడి తపస్సు కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ప్రముఖ భాగవతారిణి రత్నకుమారిచే చూడముచ్చటగా మహాభారతం కార్యక్రమం సాగుతోంది. పాండవ అరణ్యవాసం, అర్జునుడి తపస్సు కార్యక్రమాలు జరగ్గా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. అనంతరం దాతలు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

సారా స్వాధీనం; ఒకరి అరెస్ట్

చిన్నమండెం : మండలంలోని కలిబండ గ్రామ పంచాయతీ సమీపంలో నాటుసారా అమ్ముతున్న మంచింటి చిన్న వెంకటరమణ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి 2 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఏఎస్ఐ అంజిరెడ్డి తెలిపారు. చిన్నవెంకటరమణ కణములోపల్లి గొల్లపల్లికి చెందిన ఆటోడ్రైవర్‌గా పనిచేస్తూ నాటుసారా విక్రయిస్తుండగా అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు.

తాగునీటి సమస్యకు ఎప్పటికప్పుడు పరిష్కారం



బోరు పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

ఓబులవారిపల్లె : మండలంలో ఎక్కడా తాగునీటి సమస్య లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం గాదెల పంచాయతీ చెంచువారిపల్లి గ్రామంలో తాగునీటి కోసం నూతన బోరును సాయికిషోర్ రెడ్డి పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ప్రభుత్వ విప్ కొరముట్ల సహకారంతో గ్రామాలలో తాగునీటి సమస్య లేకుండా నూతన బోర్లను ఏర్పాటు చేశామని, వేసవిలో ఎక్కడా సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. దాదాపు రూ. 2.50 లక్షల వ్యయంతో పనులు చేపట్టామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నరసింహులు, స్థానిక వైఎస్సార్ పార్టీ నాయకులు కొమ్మూరు నారాయణ రెడ్డి, ఎం.సుకుమార్ పాల్గొన్నారు.

విద్యతోపాటు సేవా కార్యక్రమాలు చేపట్టాలి

పెనగలూరు : విద్యతోపాటు సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సహజ బ్లెస్సీ అన్నారు. సోమవారం ఆదర్శ పాఠశాలలోని ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో కంబాలగుంట గ్రామంలో సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సేవా కార్యక్రమాలను ప్రిన్సిపాల్ ప్రారంభించి విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఏడురోజుల పాటు ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశామన్నారు. మొదటగా కంబాలకుంట, కేజీబీవీ పాఠశాల ప్రాంగణంలో, గ్రామ పురవీధులలో శుభ్రం చేస్తామన్నారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులతోపాటు కేజీబీవీ పాఠశాల విద్యార్థులు పాలుపంచుకోవడం సంతోషదాయకమన్నారు. డాక్టర్ హేమలత, కృష్ణవేణి, గౌస్ మొహిద్దీన్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

రాయచోటి టౌన్ : రాయచోటి తహసీల్దార్ కార్యాలయం ఎదుట చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం ఉదయం విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దువ్వూరి నరసింహాచారి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని తహసీల్దార్ ప్రేమంత్‌కుమార్, సబ్ రిజిస్టార్ అధికారి రమేష్ బాబుల ప్రారంభించారు.

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
లాంఛనముగా స్వాధీనత ప్రకటన
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
లాంఛనముగా స్వాధీనత ప్రకటన
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
లాంఛనముగా స్వాధీనత ప్రకటన
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



కీ॥శే॥ శ్రీ వెంబులూరు రామకృష్ణా రెడ్డి గారు
వెంకటరెడ్డిపల్లి గ్రామం, రైల్వే కోడూరు మండలం

17వ వర్ధంతి
అమృతం కన్నా నీ మనసు మిన్న...
వెన్నెల కన్నా నీ చూపులు చల్లన...
మంచితనం, మానవత్వం కలగలపిన మూర్తివి...
మామదిలో కొలువైన దేవుడవి నువ్వు
ఎన్ని జన్మలెత్తినా నీవే కావాలని కోరుకునే...
భార్య: కీ॥శే॥ వి.కాంతమ్మ
కుమారులు - కోడళ్ళు
ప్రొ॥ వి.నారాయణరెడ్డి
Founder Registrar, V.S University, Nellore
Member, AP SE Regulatory Commission, Govt. of AP
ప్రొ॥ సుధ
SPMVV
శ్రీ వి. రామచంద్రా రెడ్డి - శ్రీమతి రాణి
S.C. Railways, Tirupati.
శ్రీ వి. నాగేంద్ర రెడ్డి - శ్రీమతి మణెమ్మ
School Asst., ZPHS, Sathyanarayanapuram, Tirupati
కుమార్తె - అల్లుడు
శ్రీమతి ఎ. పద్మావతి - శ్రీ ఎ. వెంకట రెడ్డి
AEE (Electrical), TTD, Tirupati
మరియు మనుమలు, మనుమరాండ్రు